


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్
బుధవారం 11 సెప్టెంబర్ 2024
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## పంటలకు భరోసానిచ్చిన
# వరుణుడు

ముందస్తు ప్రణాళిక లేని కాంగ్రెస్ సర్కారు

ప్రాజెక్టుల నీళ్లు ఇవ్వకుండా నీటి నిర్వహణపై నిర్లక్ష్యం

సీజన్ చివరలో వర్షాలతోనే నిండిన చెరువులు

వానాకాలం సాగుపై రైతుల్లో ఆందోళన



**వరంగల్**

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏ సీజన్‌కైనా రంది లేకుండా సాగునీరందడంతో రైతన్న ధీమాగా పంటలు వేశాడు. పుష్కలంగా ఉన్న భూగర్భజలాలు, ప్రాజెక్టుల నుంచి వచ్చే నీళ్లతో పుట్లకొద్దీ పంటలు పండించాడు. కానీ ఈసారి సకాలంలో సాగునీరందక దిక్కుతోచని రైతన్నను కాంగ్రెస్ సర్కారు మాత్రం పట్టించుకోలేదు. ప్రాజెక్టుల నుంచి చెరువులకు, తద్వారా పంటలకు నీళ్లు విడుదల చేసే అవకాశమున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. సర్కారు పట్టింపులేమితో సాగునీటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో పంటల సాగు కూడా తగ్గింది. ఈ ప్రతికూల పరిస్థితుల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలే రైతులకు దిక్కయ్యాయి. సీజన్ చివరి దశకు చేరిన సమయంలో ఉమ్మడి జిల్లాలోని మెజార్టీ చెరువులు వాన నీటితో నిండడంతో పంటలకు ఊపిరి పోసినట్లయింది. అయితే వరుణుడు భరోసా ఇచ్చినా.. పంట సాగుపై రైతుల్లో ఆందోళన నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీటి నిర్వహణ అయోమయంగా మారింది. కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల నుంచి చెరువులు, పొలాలకు నీళ్లు సరఫరా చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఈ పరిస్థితులతో గతేడాది యాసంగి పంటల సాగు సరిగా సాగలేదు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎక్కువ ప్రాంతాల్లో వరి నాట్లు వేయలేదు. చెరువులకు నీటి సరఫరా లేకపోవడంతో భూగర్భజలాలు - మిగతా3లో

## నేడు మానుకోటకు
# కేంద్ర బృందం

వరద నష్టం అంచనాకు రానున్న అధికారులు

ఢిల్లీ నుంచి రెండు బృందాల రాక

పలు మండలాల్లో పర్యటన

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లాకు బుధవారం కేంద్ర బృందం రానున్నది. ఇటీవలి అతి భారీ వర్షాలు, వరదలతో జిల్లాలోని పలు గ్రామాలు నీట ముని గి, పంటలు కొట్టుకుపోయిన క్రమంలో నష్టాన్ని అంచనా వేసేందుకు ఢిల్లీ నుంచి రెండు బృందాలు పర్యటించనున్నాయి. మంగళవారం హైదరాబాద్‌కు చేరుకున్న ఈ బృందాలు బుధవారం ఉదయం నేరుగా ఖమ్మం, మధ్యాహ్నం మహబూబాబాద్ జిల్లాకు చేరుకుంటాయి. ఒక బృందం మరిపెడ మండలం ఉల్లెపల్లి, సీతారాంతండాలో పర్యటించనున్నది. పురుషోత్తమాయగూడెం బ్రిడ్జిని, వరదలకు - మిగతా3లో



# పంటలకు భరోసానిచ్చిన వరుణుడు

-మొదటిపేజీ తరువాయి

అడుగంటిపోయాయి. బావులు ఎండిపోయాయి. సాగునీటిపై భరోసా లేకపోవడంతో వానకాలంలోనూ పంటల సాగు ఆశించిన మేర లేదు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణ వైఫల్యంతో పంటల సాగు తగ్గింది. సాగు చేసిన పంటలకు భరోసా లేకుండా పోయింది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు పంటలకు ఊపిరిపోశాయి. మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా వానలు పడ్డాయి. హనుమకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాల్లోనూ వారం రోజులు వానలు పడడంతో రైతులకు ఊరట కలిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయకున్నా ప్రకృతి కరుణించడంతో వానలు వచ్చి చెరువులు నిండాయి. తాజా వానలతో వానకాలం పంటలకు భరోసా దక్కింది. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాల్లో ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టులతోనే సాగునీరు సరఫరా అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సాగునీటి ప్రాజెక్టుల నుంచి నీటి సరఫరా నిర్వహణ లేకుండా పోయింది. వానకాలం పంటల సీజన్ ముగింపు దశకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి వానల వరకు సాగునీటి సరఫరాపై దృష్టి పెట్టలేదు. కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీరు సరఫరా చేసే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. దీంతో ఈ ఏడాది వానకాలం పంటల సాగు తగ్గింది. సాగుచేసిన పంటలకు నీళ్లు సరిగా లేక రైతులు ఆందోళన చెందే పరిస్థితి వచ్చింది. ఇదే సమయంలో ప్రకృతి అనుకూలించి వానలు పడడంతో రైతులకు భరోసా కలిగింది.

వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలను సాగునీటి శాఖ పరంగా వరంగల్, ములుగు యూనిట్లుగా చీఫ్ ఇంజనీరు ఆఫీసులు ఉన్నాయి. వరంగల్ యూనిట్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో వరంగల్, మహబూబాబాద్, జనగామ సర్కిళ్లు.. ములుగు యూనిట్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో ములుగు, నర్సంపేట సర్కిళ్లు ఉన్నాయి. వరంగల్, ములుగు చీఫ్ ఇంజినీర్ యూనిట్ల పరిధిలో 4,576 చెరువులు ఉన్నాయి. ఇటీవలి వానలతో 3,280 చెరువులు అలుగు పోస్తున్నాయి. మరో 954 చెరువులు పూర్తిగా నిండి ఉన్నాయి. 134 చెరువులు 75 వరకు నీళ్లు ఉన్నాయి. 24 చెరువులు సగం వరకు, 34 చెరువులు పావు వంతు నిండి ఉన్నాయి. సీజన్‌లో తీవ్రస్థాయిలో వానలు వచ్చిన మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని చెరువులు అలుగు పోస్తున్నాయి. వీటిలో పది వరకు చెరువుల కట్టలు తెగిపోయాయి. మహబూబాబాద్ ఇరిగేషన్ సర్కిల్‌లో మొత్తం 674 చెరువులు మత్తడి పడుతున్నాయి. వరంగల్ సర్కిల్‌లోని 791 చెరువుల్లో 544 చెరువులు మత్తడి పడుతున్నాయి. ఈ సర్కిల్ పరిధిలోని 13 చెరువులు పావు వంతు మాత్రమే నిండి ఉన్నాయి.

జనగామ సర్కిల్ పరిధిలో వానలు తక్కువగా ఉ న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల పరిధిలోని సాగునీరు సరఫరా చేయకపోవడంతో అన్ని చెరువులు నిండలేదు. ఈ సర్కిల్ పరిధిలోని 966 చెరువుల్లో 430 మత్తడి పోస్తున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని చెరువులకు పూర్తి స్థాయి నీళ్లు రాలేదు. ఈ డివిజన్ పరిధిలోని 586 చెరువుల్లో 234 చెరువులు మాత్రమే నిండి ఉన్నాయి.

# తీవ్రమవుతున్న వాడ్రా డిమాండ్

**వరంగల్ :** ప్రకృతి మీద మనం దాడి చేస్తే, మన మీద తిరిగి దాడి చేస్తుంది. ఈమధ్య వచ్చిన వరదలే అందుకు నిదర్శనం. ఇష్టారీతిన ఆక్రమణలు జరిగితే వరద నీరు ఎలా ముంచెత్తుతుందో మనకు దర్శనం ఇచ్చింది. అయితే, చెరువులు, నాలాల ఆక్రమణపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా. ఖమ్మం, మహబూబాబాద్ వరదల తర్వాత తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. హైడ్రా లాంటి సిస్టమ్ ప్రారంభించాలన్నారు. నాలాలు, చెరువుల ఆక్రమణలను కూల్చివేయాలని, ఎంత ఒత్తిడి వచ్చినా ప్రభుత్వం వెనక్కి తగ్గదన్నారు. మహబూబాబాద్‌లో సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు వరంగల్‌లో వైబ్రేషన్స్ తీసుకొచ్చాయి. హైదారాబాద్‌లో హైడ్రా లాగా వరంగల్‌లో వాడ్రా వస్తుంది, ఆక్రమణలు కూల్చివేసి నగరాన్ని ముంపు నుంచి కాపాడుతుందని నగర ప్రజలు, మేధావులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కాకతీయులు అంటేనే ప్రణాళికాబద్ధమైన గొలుసు కట్టు చెరువులకు ప్రసిద్ధి. వందల ఏళ్ల క్రితమే తాగు, సాగు నీటికి ఇబ్బంది కలుగకుండా ఉండేలా వేలాది చెరువులను క్రమ పద్ధతిలో ఒకదానికొకటి అనుసంధానిస్తూ వరద ఎక్కడా నిలువకుండా నిర్మాణం చేశారు. వరంగల్ నగర అభివృద్ధి జరుగుతున్న కొద్దీ చెరువులు కబ్జా చేసి నాలాలు నామరూపాలు లేకుండా చేశారు కొందరు. వందల ఎకరాలు భూములు ఆక్రమణకు గురయ్యాయి. కొందరు నేతలు కూడా తమ కోసమే వదిలేశారు అన్నట్టు చెరువులను చెరబట్టి, కుంటలనూ కబ్జా చేసి యథేచ్ఛగా భవన నిర్మాణాలు చేశారు. కానీ, గ్రేటర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తూ ఉండిపోయారు. మామూళ్ల మత్తో లేక అధికారానికి తలొగ్గో వారు చేసిన ఆ పాపమే, ఇప్పుడు మహా నగరానికి శాపంగా మారిందని నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణదారుల వెన్నులో హైడ్రా వణుకు పుట్టిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ స్థలాలను చెరబట్టిన ఆక్రమణదారులను గడగడలాడిస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా తరహాలో వరంగల్‌లో వాడ్రా కావాలని జీడబ్ల్యూఎంసీ (గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్) ప్రజలు కోరుకుంటున్నారు. హైడ్రా చర్యలు మొదలైన నాటి నుంచి వరంగల్ మహా నగరంలో ఎక్కడ చూసినా ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. సోషల్ మీడియాలోనూ అదే చర్చ నడుస్తోంది. హైడ్రా తరహాలో వరంగల్ నగరంలోనూ అక్రమార్కులు చెరబట్టిన చెరువులకు విముక్తి కల్పించాలని కోరుతున్నారు. ఏకంగా ఫోరం ఫర్ బెటర్ వరంగల్, చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేధావులు చర్చ వేదికలు ఏర్పాటు చేసి వాడ్రా కావాలని కోరుతున్నారు. హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేసి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ స్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటక్షన్ (హైడ్రా) కొరడా ఝులిపించినట్టే వరంగల్‌లోనూ వాడ్రా (వరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటక్షన్) యాక్షన్ కావాలని అడుగుతున్నారు.ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అనేక మంది



హైడ్రా విషయంలో గుబులు చెందుతున్నారు. హైడ్రా బుల్డోజర్ల ధాటికి బహుళ అంతస్తులే నేల మట్టం అవుతున్నాయి. ఓరుగల్లులో అంతు లేని ఆక్రమణలు జరిగాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 86 చెరువులు, కుంటల శిఖం భూములు ఆక్రమణదారుల చేతుల్లో ఉన్నాయి. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ నిబంధనలను తుంగలో తొక్కి రాజకీయ అండ, అధికారుల సహకారంతో బరి తెగించారు. ఈ దురాగాతం వరంగల్ మహానగరంలో పదేళ్లకుపైగా యథేచ్ఛగా కొనసాగుతోంది. అయినప్పటికీ పాలకులు, అధికారుల్లో చలనం లేదు. దీంతో కబ్జాదారుల ఆక్రమణకు అంతులేకుండా పోతోంది. అందుకే హైడ్రా తరహాలో వాడ్రా కావాలని ప్రజలు కోరుతున్నారు.గ్రేటర్ వరంగల్ పరిధిలో గ్లోబల్ జియో గ్రాఫికల్ ఇషన్ సిస్టమ్ (జీఐఎస్)తో 2015 సంవత్సరంలో 20 చెరువులు, కుంటలను గుర్తించారు. వీటికి ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), బఫర్ జోన్ సరిహద్దులను ఏర్పాటు చేయాలని బల్దియాకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కంటి తుడుపుగా బల్దియా అధికారులు, సిబ్బంది, చెరువులు, కుంటలను గుర్తించి బల్దియా వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. వందల సంఖ్యలో చెరువులు, కుంటలు మాయమైనట్లు వెల్లడించారు. ఈ ఆక్రమణలను నిలువరించాల్సిన గ్రేటర్ వరంగల్, రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు వాస్తవ సర్వే ఆధారంగా ఆక్రమణల నిగ్గు తేల్చి చెరువులు, కుంటలను వారే రక్షించాలి. కానీ, తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బల్దియా అధికారులు ఇంటి నెంబర్లు, నల్లా కనెక్షన్లు ఇవ్వడంతో కబ్జాదారులకు వరంగా మారి కాసుల వర్షం కురుస్తోంది.

## నేడు మానుకోటకు కేంద్ర బృందం

-మొదటిపేజీ తరువాయి

కొట్టుకుపోయిన జాతీయ రహదారిని పరిశీలించనుంది. రెండో బృందం డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి బ్రిడ్జితో పాటు వరదకు కొట్టుకుపోయిన పంట పొలాలు, తెగిన చెరువులను పరిశీలించనున్నది. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

**వరదలతో అపార నష్టం..**

జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 55 చోట్ల రోడ్లు దెబ్బతినగా, మరో 25 చో ట్ల రోడ్లు కోతకు గురైనట్లు అధికారులు గుర్తించారు. మొత్తం 18 కిలోమీటర్ల మేర రహదారులకు నష్టం వాటిల్లింది. తాతాలిక మరమ్మతులకు సుమారు రూ.2 నుంచి 3 కోట్ల వరకు ఖర్చువుతుందని అధికారులు అంచనా వేశారు. రోడ్లు భవనాలు శాఖ పరిధిలో జిల్లా వ్యాప్తంగా 25 రహదారులు దెబ్బతినగా తాతాలిక మరమ్మతులకు రూ. 3 నుంచి రూ. 5 కోట్లు అవసరమని అంచనా వేశారు. జాతీయ రహదారుల శాఖ పరిధిలోని వివిధ రోడ్లు దెబ్బతిన్నాయి. మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద సుమారు పది చోట్ల రోడ్డు ధ్వంసమైంది. రెండు కిలోమీటర్ల మే ర రోడ్డు దెబ్బతినగా తాతాలిక మరమ్మతు ల కోసం రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. అ లాగే జిల్లావ్యాప్తంగా 1,590 చెరువులు ఉం డగా. 127 చెరువులు దెబ్బతిన్నాయి. ఇం దులో 55 చెరువుల కట్టలు పూర్తిగా తెగిపోయాయి. మరో 72 చెరువులకు గండ్లు ప డ్డాయి. సుమారు 50వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశా రు. వేల ఎకరాల్లో ఇసుక మేటలు, రాళ్లు వ చ్చి చేరాయి. మరో 30 వేల ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి, మకజొన్న, కూరగాయల పం టలకు నష్టం వాటిల్లింది. డోర్నకల్ మండ లం దుబ్బతండా, మరిపెడ మండలం సీతారాంతండా, నెల్లికుదురు మండలం రావిరాల గ్రామాలు నీట మునిగి ప్రజలకు నిలువనీడ లేకుండా పోయింది.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



**రఘునాథపల్లి,సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి)**

వరంగల్ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాజట్టును ఎంపిక చేశారు. హనంకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో ప్రతిభ చూపించి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రఘునాథపల్లి మండలం అశ్వారావుపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్యారాల కావ్య శ్రీ, ముప్పిడి భవాని,కొలిపాక అన్వేష్ వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శోభన్ బాబు అభినందించారు ఎంపికైన క్రీడాకారులు సికింద్రాబాద్ లో 14,15 తేదీలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పీఈటి రాజేందర్,ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి,యాకయ్య,పవన్ కుమార్, సీతారాం, రేవతి, భద్రయ్య, మనోజ విద్యార్థులను అభినందించారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

**-తమ్ముడి కూతురు పెద్ద నాన్నకు తలకొరివి**

**-ఆర్థిక సహాయాన్ని అందించిన ఆకుతోట కుమారస్వామి**



**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పసరగొండ పైడయ్య (80) అనే వృద్ధుడు చనిపోయాడు. తనకు కుమారులు గానీ, కుమార్తెలు గానీ లేరు. అనాధగా మృతి చెందిన పైడయ్యకు తన తమ్ముని కుమార్తె నూనె తిరుపతమ్మ తలకొరివి పెట్టిన సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. ఈ సందర్భంగా అనాధగా మృతిచెందిన పైడయ్య అంత్యక్రియలకు డబ్బులు లేకపోవడంతో..మానవత్వ విలువలు కలిగిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి స్పందించి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

# ఉధృతంగా అప్రమహిస్తున్న గోదావరి





**- పలుచోట్ల ప్రధాన మార్గాన్ని ముంచిన వరద నీరు.**

**- తాత్కాలికంగా రాకపోకలు నిలిపివేత.**

**వెంకటాపురం సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం మంగళవారం గోదావరి వరదల కారణంగా వెంకటాపురం-భద్రాచలం ప్రధాన మార్గంలోని కొండాపురం వద్ద బ్రిడ్జి మీదికి వర నీరు చేరడంతో మండల తహశీల్దార్ లక్ష్మీరాజయ్య ఆ ప్రాంతాన్ని సందర్శించి ప్రధాన మార్గాన్ని భారీ కేట్లతో మూసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోదావరి వరద ఉధృతి వలన వాగులు వంకలు ఉప్పంగి ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో మార్గం వెంట రాకపోకలను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్టు వెల్లడించారు. మండల అధికారులు ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.పశువుల కాపరులు,ప్రజలు ఎవరు వాగులు దాటడానికి ప్రయత్నించొద్దని,చేపల వేటకు వెళ్లొద్దని తెలిపారు.గంట గంటకు గోదావరి పెరుగుతుండడంతో ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 30వ వర్ధంతి





**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో చాకలి ఐలమ్మ 30వ వర్ధంతి వేడుకలను రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సుపరిండెంటెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రజక సంఘ నాయకులు చెన్నూరి వెంకటయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభించి రజక కుల సంఘ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. చెన్నూరి వెంకటయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమానికి పునాది వేసిందని రజకుల కాలం నుండి అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో త్యాగాలు చేసి వీరవనితగా తెలంగాణ ముద్దుబిడ్డగా పేరుగాంచిందని అయన అన్నారు.జనగామ జిల్లాను రద్దుచేసి చాకలి ఐలమ్మ జిల్లాగా పేరు మార్చాలని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి ఆమె చరిత్రను అందరికి తెలిసేలా కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వ కార్యక్రమాలు సైతం వర్ధంతి జయంతి వేడుకలను నిర్వహించాలని చెన్నూరు వెంకటయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ కుల నాయకులు దళిత సంఘ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**- డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ మంగళవారం కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. సిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీనికిగాను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు. వ్యాధిగ్రస్తుని ఇంటి ప్రాంతం పరిధిలో చేపడుతున్న యాంటి లార్వెల్ ఆపరేషన్ మరియు పైరిత్రం స్ప్రేను పరిశీలించారు. సాయంత్రం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పిడితుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మరియు కాచి చల్లరిన వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా తాజాగా చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సేవించాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, సి ఓ మోహన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గట్టికల్లు గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం




-ప్రారంభించిన ఝాన్సీ రెడ్డి.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి.**

స్థానిక ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం, గటికల్ గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగాగట్టికల్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్ని,విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి . ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతు ఆ భగవంతుని దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులందరికీ పంటలు బాగా పండి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని



ప్రార్థించినానని తెలిపారు.అనంతరం గ్రామంలో నూతనముగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు.గ్రామంలోకి వస్తున్న ఝాన్సమ్మ ప్రజలు మహిళాలు కోలాటం సాంస్కృతిక నృత్యలతో, మంగళహారులతో అడుగు అడుగున ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో పర్యటించి,రైతుల పంట పొలాల దగ్గరికి వెళ్లి ఆకాల వర్షానికి జరిగిన పంట నష్టాన్ని,రైతులను అడిగి తెలుసుకొని, రైతులెవ్వరు అధైర్య పడవద్దని, ప్రభుత్వ అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు సంతోష్ మరియు మండల ముఖ్య నాయకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారుచి.

# ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి...చాకలి ఐలమ్మ



-తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఓ నిప్పురవ్వ..

-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**సంగెం,సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):**

మహిళా లోకానికి స్ఫూర్తి ప్రధాత సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున సంగెం మండలంలోని అంబేద్కర్ సెంటర్లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..రజాకార్లను తరిమికొట్టిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు.చిట్యాల ఐలమ్మ దొరల పెత్తనాన్ని ఎదిరించి,రజాకార్లను తరిమికొట్టి వీరవనితగా పేరు తెచ్చుకుందని,తొలి భూపోరాటానికి నాంది పలికి,దొరల పై విజయం సాధించిందని అన్నారు.తెలంగాణ మహిళాశక్తికి,బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు,చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు కదారి శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా,జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,కందగట్ల నరహరి,పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు,మాజీ సర్పంచులు గుండేటి ఎల్లయ్య,కొట్టం సంపత్,మాజీ సొసైటీ డైరెక్టర్






నల్లతీగల రవి,హైకోర్టు అడ్వొకెట్ తీగాల రాజేష్,బిసి నాయకుడు అల్లేపు శ్యాం,మండల నాయకులు మునుకుంట్ల మోహన్,కాగితాల జగన్నాధచారి,జున్న రమేష్ యాదవ్,మేటుపల్లి బాబు,యూత్ నాయకులు గుగులోత్ రమేష్ బాబు,కావటి రాజు యాదవ్,గోపతి రాజు యాదవ్,జున్న రాజు యాదవ్,గుండేటి శ్రీకర్,మహ్మద్ రియాజ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామా, నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత లోపించిన కూరగాయలు.. ఆగ్రహించిన తహసిల్దార్ సునీత



**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలో గల మోడల్ స్కూల్, కేజీబీ పాఠశాలలను, కళాశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు తహసిల్దార్ సునీత, ఆర్ ఐ సురేందర్ రెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యాలపై ఆరా తీశారు. వంటశాలను పరిశీలించి కూరగాయలలో నాణ్యత లోపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన కూరగాయలను, సరుకులను పంపిణీ చేయాలని కాంట్రాక్టర్ ను మందలించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అందజేత




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల ఆగస్టులో పోగొట్టుకున్న 15 మొబైల్ ఫోన్ల ని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ అవుట్ చేసి మంగళవారం సిఐ తుమ్మ గోపి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 150పైగా పోగొట్టుకున్న మొబైల్స్ ని ట్రేస్ అవుట్ చేసి బాధితులకు ఇవ్వటం జరిగింది. ప్రజలు మొబైల్ ఫోన్ల మిస్సింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా సందర్భాల్లో మీయొక్క మొబైల్ ఫోన్స్ పోయినట్లయితే వెంటనే మీసేవ సందు చలాన్ కట్టి, అట్టి రశీదుని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐ గోపి, టెక్ టీమ్ కానిస్టేబుల్ యం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియుటి.ఎస్ చిట్యాల మండలం నూతన కార్యవర్గం

**చిట్యాల ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 10,**

మండలం పి ఆర్ టి యు టి ఎస్ యూనియన్ సర్వసభ్య సమావేశం స్థానిక మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేయ గా సమావేశానికి జిల్లా అధ్యక్షులు రేగురి సుభాకర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమమే పిఆర్టియు ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో అపరిష్కృత సమస్యల సాధన పి.ఆర్.టి.యు టీ ఎస్.ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు . ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ ,ఊర్మిళా రెడ్డి, వాసంతి, పింగిలి విజయపాల్ రెడ్డి రాష్ట్ర జిల్లా బాధ్యులు రామనారాయణ, కుచనపల్లి శ్రీనివాస్, గోవింద సత్యనారాయణ ,లింగయ్య ఇతర మండల బాధ్యులు ఎండి హకీం, పోలు నాగరాజు, గుండా రమేష్, పంచిక భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి



**చిట్యాల ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 10**

చాకలి ఐలమ్మ 39 వర్ధంతి వేడుకలను మండల అధ్యక్షుడు మూసాపురి కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి కోసం విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెలుగు ప్రపంచానికి చాటి చెప్పిన మహిళ లోకానికి స్ఫూర్తిదాత వీరవనిత సాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుల కిరణ్ ఉపాధ్యక్షుడు ముసాపూర్ రవీందర్ కిషన్ గంగాధర్ శ్రీనివాస్ పాండాల స్వామి మల్లేష్ సతీష్ శ్రీధరు తదరులు పాల్గొన్నారుద.

## సీఎం సహాయ నిధికి పదివేల విరాళం అందజేత.



**కేసముద్రం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి రూపాయలు పదివేల ఎస్బిఐ బ్యాంకు చెక్కును మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కి స్వచ్ఛంద సంస్థ బాధ్యులు బనిశెట్టి విజయ వెంకటేష్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.ద

### వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేత

**కేసముద్రం ,సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**



కేసముద్రం మండల కేంద్రంలోని వరద బాధితులను ఇటీవల జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ తరుణంలో దాతృత్వం చాటుకోవడం కోసం మంగళవారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పొదిల నర్సింహరెడ్డి తన చేతుల మీదుగా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఓలం శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శిలు గాంతి వెంకట్ రెడ్డి ,బోగోజు నాగేశ్వర చారి, కంచు సురేందర్ ,గడ్డం సంతోష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు.

**-హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు .**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 10.**



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిని నింపారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్లోని ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శనీయురాలని కొనియాడారు. వారు ఆనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మళ్లీ దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ ఆనాటి దేశ్ ముఖ్ లు, ప్రజా కార్ల గుండెల్లో దడపుట్టించాయని అన్నారు. ఒకవైపు సాయిధ పోరాటం చేస్తూనే, మరోవైపు ఉద్యమకారులకు అమలు అన్నం పెట్టిన మహనీయురాలు అని అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శోభన్, రమేష్, రాజు మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

**-ఎంజీఎంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని పై దాడి చేసిన మహిళ అరెస్ట్**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**




వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగిని కొట్టి బలవంతంగా డబ్బులు లాక్కున్న మహిళను మంగళవారం అరెస్టు చేసినట్లు వరంగల్ ఎసిపి నందిరాం నాయక్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిల్ల సుమలత అనే మహిళ గత 15 సంవత్సరాల నుండి ఎంజీఎం లో అవుట్ సోర్సింగ్ గా మరియు గత 2 సంవత్సరాల నుంచి పేషెంట్ కేర్ గా పనిచేస్తుంది. ఈ క్రమంలో సోమవారం తన మధ్యాహ్నం షిఫ్ట్ విధులలో భాగంగా ఎంజీఎం బయోమెట్రిక్ లో వేలిముద్ర పెడుతుండగా ఆలకుంట రాజమ్మ అనే మహిళ బిల్ల సుమలతను అడ్డుకొని నీవు పనిచేస్తున్న జీవో తీసుకొచ్చింది నేను, అందుకు రెండు లక్షలు ఇవ్వాలని లేకుంటే నిన్ను చంపేస్తానని చెప్తూ వెంట తెచ్చుకున్న ఇనుప గొలుసుతో విచక్షణ రహితంగా కొట్టింది. సదరు ఉద్యోగినికి ఇటీవల ఆరోగ్య సమస్యతో ఆపరేషన్ చేసుకుని తొమ్మిది కుట్లు పడి బాధపడుతున్నా కూడా పొట్టపై చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ ఆమె దగ్గర గల డబ్బులు 10 వేల రూపాయలు లాక్కొని, మొబైల్ ను కిందపడేసింది. ఇట్టి సంఘటనపై బిల్ల సుమలత మట్వాడ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ జరిపిన పోలీసులు నిందితురాలైన ఆలకుంట రాజమ్మను అరెస్టు చేసి ఆమె వద్ద నుండి వెయ్యి రూపాయల నగదు మరియు నేరంనకు ఉపయోగించిన ఇనుప గొలుసును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపించడం జరిగింది. కార్యక్రమంలో మట్వాడ సిఐ టి గోపి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో విజయవంతంగా యాంజియోప్లాస్ట్ చికిత్స

**హన్మకొండ, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):**




పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ కారణంగా తీవ్రమైన కుడి కాలు నొప్పి ఇతర సమస్యలతో బాదపడుతూ సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో 75 ఏళ్ల నర్సింహ మూర్తి యశోద వైద్య బృందం ఆధ్వర్యంలో విజయవంతంగా చికిత్స నిర్వహించామని ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. మంగళవారం హనుమకొండ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ దయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలోని వాస్కులర్ బృందం రైట్ లెగ్ డిజిటల్ సబ్ట్రెక్షన్ యాంజియోగ్రఫీ యాంజియోప్లాస్టిని విజయవంతంగా నిర్వహించింది అన్నారు.మూర్తి రక్త ప్రసరణలో అడ్డంకులు కారణంగా కాలు నొప్పి రావడంతో, అడ్డంకులు ఉన్నట్లు తొందరగానే నిర్ధారణకు రావడం జరిగింది. యశోద హాస్పిటల్స్ మార్చి 2024న అంజియోప్లాస్టీని నిర్వహించి ఈ అడ్డంకిని తొలగించడంతో, రక్తప్రసరణ సాఫీగా పునరుద్ధరించబడింది అన్నారు. 'పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ అనేది ఒక తీవ్రమైన పరిస్థితి దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే అంప్యుటేషన్ వంటి సమస్యలకు దారితీయవచ్చు సకాలంలో గుర్తింపు యాంజియోప్లాస్టీ వంటి ముందస్తు చికిత్సలు ఈ దీర్ఘకాల నష్టాన్ని నివారించడంలో కీలక పాత్రను పోషిస్తాయి. మూర్తి విజయవంతంగా కోలుకోవడం పట్ల తము సంతోషిస్తున్నాము అన్నారు. యశోద హాస్పిటల్ లో రోగులకు అధునాతన వాస్కులర్ చికిత్సలను అందిస్తున్నాం అని తెలిపారు.

# తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన కూతురు

## – శోకసంద్రమైన చింతలపల్లి



**హన్మకొండ, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):**

ప్రతి తల్లిదండ్రులు తమ అంతిమ సంస్కారాలు చేసేందుకు కొడుకు ఉండాలని కోరుకుంటారు. కొడుకు తలకొరివి పెట్టి పున్నామ నరకం నుంచి తప్పిస్తాడని భావిస్తారు. కానీ, కొడుకులు లేని తల్లిదండ్రులకు కూతుర్లే కొడుకుల్లా మారి సేవలు చేస్తుంటారు. చివరకు ఆ కన్నవారు కన్నుమూస్తే అంతిమ సంస్కారాలు కూడా ఆ ఆడబిడ్డలే చేస్తుంటారు. తాజాగా అలాంటి ఘటనే ఎల్కతుర్తి మండలంలో చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్, పద్మ భార్యాభర్తలు. వీరికి హారిక, అక్షయ అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. హారికకు వివాహం జరిగింది. అక్షయ తల్లిదండ్రులతో ఉంటూ అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతోంది. పది రోజుల క్రితం అశోక్ కు గుండెపోటు రావడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి లో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అశోక్ అంతిమ సంస్కారాలు చింతలపల్లి లో మంగళవారం జరిగాయి. అశోక్ కు కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు హారిక కుండపట్టి, తండ్రి కి అంతిమ సంస్కారాలు నిర్వహించింది. అశోక్ అకాల మరణంతో చింతలపల్లి విలేజ్ శోకసంద్రంలో మునిగింది. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందడం ఆ గ్రామస్తుల ను కలచివేసింది. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో స్నేహితులు, తోటి జర్నలిస్టులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

# పీవీ విజ్ఞాన కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి..









వంగరలోని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

-వంగరలోని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ..

-కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి.**

నూతనంగా నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం, యాంపి థియేటర్, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడా స్థలం,విగ్రహాలు, తదితర పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నాణ్యతగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర లోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులను, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు, సలహాలు చేశారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పివి విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

అనంతరం వంగరలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని ఎక్స్ రే యంత్రం పనిచేయకపోవడంతో దానిని మరమ్మతు చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**భీమదేవరపల్లి లోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్.**

అదేవిధంగా భీమదేవరపల్లి లోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ విద్యాసంస్థలోని తరగతి గదులు, కిచెన్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మతు, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్తు పనులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందిస్తే సంబంధిత పనులను పూర్తి చేసేందుకు నిధులను విడుదల చేసేందుకు చర్యలు చేపడతానని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డీఈవో వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, ఆర్డీవో వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి.**

ఐనవోలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరు అయిన 91 లక్షల 10 వేల రూపాయల కల్యాణలక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా మంజూరు అయినా 18 లక్షల 95 వేల రూపాయల చెక్కులను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి..

## -ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి.**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాలలో పిచ్చి మొక్కలు పెరిగి చెత్త చెదారం పేరుకు పోయినందున పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజూ గ్రామాలలో పర్యటించి పారిశుధ్యం పనులు చేపించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పరకాల మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ గ్రామాలలో వర్షాల కారణంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని దోమలు రాకుండా ఫాగింగ్ చేపించాలని అన్నారు. అలాగే 12వ తేదీన జరుగనున్న శాసన సభ్యుల వారి సమీక్షా సమావేశం ఎజండా ప్రకారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో చర్చించి పూర్తి వివరాలతో హాజరు కావాలని చెప్పడం జరిగినది.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

**హన్మకొండ, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన జనసముద్రం మండల రిపోర్టర్ ఆరె సంఘం నాయకులు హింగే అశోక్ గుండెపోటుతో మృతిచెందగా ఆయన నివాసానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జెండా రాజేష్, మోర్తాల చందర్ రావు, సంపత్ రావు,జిల్లా నాయకులు హింగే శివాజీ,సుధాకర్,సంతాజీ,బాపు రావు,రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్,నాయకులు సాంబాజీ రావు,రాజేశ్వర్ రావు,చిరంజీవి, రాజు, రామ రావు తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులకు జరిమానా

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన పలువురికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి మంగళవారం విచారణ జరిపి జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ నలుగురు వాహనదారులకు 5000/- రూపాయలు జరిమాన విధించారు. మరియు మద్యం సేవించి పట్టుబడ్డ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 23 మందికి 41,200/- రూపాయలు జరిమాన విధించినట్లు సిఐ కె రామకృష్ణ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి



ఇనుగుర్తి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులకు శీలం బుచ్చమ్మ దుస్తులను పంపిణీ చేయండం జరిగింది. ఈ సందర్భంగా శీలం రాజిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి,అనునిత్యం గ్రామ పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి దోహద పడ్డారని తెలిపారు.దేశానికి సైనికులు ఎంత అవసరమో గ్రామాలకు పారిశుద్ధ్య కార్మికులు కూడా అంతే అవసరం అన్నారు.

## కళలను ఇంకా ఆదరించాలి

- కళాకారులను ప్రోత్సహించాలి
- మయూరి నాట్య కళాక్షేత్రం వేడుకల్లో వేదాంతం రాదేశ్యామ్

హనుమకొండ, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):



విశ్వజనీయమైన కళలను ఆదరిస్తూ కళాకారులను మరింతగా ప్రోత్సహించాల్సిన అవశ్యకత ఉందని ప్రఖ్యాత నాట్యచార్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కూచిపూడి అగ్రహారంకు చెందిన డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్ అన్నారు. సోమవారం రాత్రి నగరంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నేత్ర పర్వంగా జరిగిన మయూరి నాట్య కళాక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు కళాకారుడు, రిటైర్డ్ విద్యాశాఖ అధికారి బూర విద్యాసాగర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాథేశ్యామ్ మాట్లాడుతూ కూచిపూడి నృత్యం విశ్వవ్యాపితం అయిందన్నారు. కలలకు కాణాచి అయిన ఓరుగల్లులో దశాబ్దన్నార కాలంగా వందలాది చిన్నారులను నాట్య రంగంలో తీర్చిదిద్దుతున్న కుండె అరుణ రాజ్ కుమార్ ను ఆయన ప్రశంసించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు చదువులతో పాటు ఇతర రంగాలలోనూ ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సహాయ సంచాలకురాలు రామల సునీత, చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. తరుణ్ రెడ్డి, సంగీత కళాకారుల సంఘం అధ్యక్షుడు సీతాల రఘువేందర్, కిట్స్ కాలేజ్ సూపరిడెంట్ పొట్లపల్లి ప్రసాద్ రావు, మేకల రమేష్, ఆలేటి శ్యాంసుందర్, పెండెం వేణు మాధవరావు, టి నరేందర్, పెరుమాండ్ల వెంకట్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ



-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి.

సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని చాకలి ఐలమ్మ విగ్రహానికి శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ ప్రావీణ్య , సత్య శారదా దేవిలతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు...

- ఇద్దరు అరెస్ట్.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి.

నమ్మదగిన సమాచారం మేరకు శివసాయి కాలనీ గోపాలపురం హనుమకొండలో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను విటుడును టాస్క్ ఫోర్స్ మరియు కేయూసీ పోలీసులు సంయుక్తంగా రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాల లోకి వెళ్ళగా హనుమకొండ జిల్లా శివ సాయి కాలనీ, గోపాలపురం చెందిన ఒక మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పిచ్చి గత సంవత్సరం నుండి అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదించేందుకు వ్యభిచారం నిర్వహిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం రోజు కందికొండ గ్రామం మహబూబాబాద్ జిల్లాకి చెందిన చెందిన విటుడు1.వంగనూరి పవన్ (తండ్రి) పర్శరాములు (26) ప్రైవేట్ ఉద్యోగి అనే అతను మహిళతో ఒప్పందము కుదిర్చి వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్, కేయూసి పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళను కాపాడి, నిర్వాహకురాలు అయిన తిమ్మాపురం లలిత (భర్త) లింగమూర్తి (40) సం.లు కులం విచారణ నిమిత్తం కేయూసి పోలీసులకు అప్పగించడమైనది. టాస్క్ ఫోర్స్ ఎసిపి ఏ.మధుసూదన్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై పిడి చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు.హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసిన సిబ్బంది సార్ల రాజు, ఇన్స్పెక్టర్, భాను ప్రకాష్ లను ఏసిపి అభినందించారు.

# జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) చేయూత

- వరద బాధిత తిరుమలరావు, తిరుపతిలకు ఆర్థిక సాయం
- రూ.5వేల చొప్పున అందించిన జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్
- మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి అభినందన
- నిధికి అత్యధిక చేయూతనందించినందుకు సత్కారం

మరిపెడ,సెప్టెంబర్10 (ప్రజా జ్యోతి)

నిరుపేద జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎప్పుడు అండగా ఉంటుందని, ఆకేరు వరదతో తీవ్రంగా నష్టపోయిన ఉల్లేపల్లి జర్నలిస్టులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు చేయూతనందిస్తున్నట్లుటీయూడబ్ల్యూజే(ఐజేయూ)మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఆయన వరద ముంపునకు గురైన ఉల్లేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమలరావు, మాలోతు తిరుపతి లను సభ్యులతో కలిసి పరామర్శించారు. అనంతరం వారికి యూనియన్ తరపున రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లేపల్లిలో ఇందటి ఉపద్రవం ఊహించని పరిణామమని, తెల్లవారుజామున వరద ఉధృతి రావటంతో గ్రామంలో అంతా మేల్కొని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారన్నారు. కష్టసమయంలో యూనియన్ జర్నలిస్టులకు అండగా నిలుస్తుందన్నారు.



సంఘము ఆధ్వర్యంలో తిరుమల రావు, తిరుపతి నాయక్ లకు వారిద్దరికొకటికి 5వేల రూపాయల చొప్పున 10 వేల రూపాయలను ఆర్థిక తోడ్పాటును అందించి చేయూత నిచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. అంతేగాక ఇటీవల కాలంలో వరద బాధితుల కోసం టియుడబ్ల్యు జే (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సహకారంతో సీఎం సహాయక నిధిని సేకరించినట్లు తెలిపారు. దానికి మరిపెడ మండలం నుండి కృషిచేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం డీ రియాజ్ పాషా ను ఈ సందర్భంగా అభినందిస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ మండలం కార్యదర్శి మచ్చ రాజేష్, కురవి మండల అధ్యక్షులు గుంటిసురేష్,జర్నలిస్టులు పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్ధన్, బోడ శ్రీనివాస్, ప్రవీణ్ నాయక్, శ్రీ కుమార్,తదితరులు ఉన్నారు.

# మహిళా శక్తి చాకలి ఐలమ్మ



-పోరాటాల గడ్డ పాలకుర్తి
-దొరల పాలనను అంతం చేసిన చాకలి ఐలమ్మ
-ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పాలకుర్తి సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాటతో దొరల పాలనను అంతం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజలు తిరుగుబాటు చేశారని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారని మంగ ళవారం రాజీవ్ చౌరస్తాలోని ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ వీధి నాటికను ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ భూ పోరాటం మరువలేని దన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయ మన్నారు. గడీల పాలనను అంతమొందించడం లో పాలకుర్తి ప్రజల్లో చైతన్యం ఉందని, అదే స్ఫూర్తితో దొరల పాలనను అంతమొందించారని తెలిపారు. కళాకారులందరికీ ప్రభుత్వం గుర్తింపునిస్తుందని తెలిపారు. ఐలమ్మ పుట్టిన నియోజకవర్గం లో ఎం ఎల్ ఏ కావడం నా అదృష్టమన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వమని,నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ప్రతి




ఎకరాకు సాగునీరు అందిస్తామని అన్నారు.

మహిళ శక్తి చాకలి ఐలమ్మ

ప్రజలను చైతన్యం చేసి దొరల ఆగడాలను ఎదిరించి తిరుగుబాటు చేయడంలో చాకలి ఐలమ్మ మహిళ శక్తిగా ఎదిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటికను తిలకించిన ఝాన్సీ రెడ్డి 1950 లో ఉన్నామా 2024 లో ఉన్నామా అని ప్రశ్నించుకున్నారు నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కళ్ళకు కట్టినట్లుగా కళాకారులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. పాలకుర్తి కి పోరాటాల గడ్డ అని పేరు ఉందని తెలిపారు. దొర గడీల పాలనను బద్దలు కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఐలమ్మ పోరాట, ఆశయ స్ఫూర్తితో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో, విజయం సాధించామని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే పాలకుర్తికి వచ్చామని ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సిపిఎం నాయకులు మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న ఐలమ్మ వారసులు రామచంద్రం, కాంగ్రెస్ మండల నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర రాకపోకలకు అంతరాయం




- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి
- 163వ జాతీయ రహదారిని ముంచెత్తిన వరద నీరు

వాజేడు, ప్రజాజ్యోతి:

గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు శ్రీరామ్ సాగర్, కడెం, సమ్మక్క సారక్క తుపాకులగూడెం బ్యారేజీల గేట్లను పూర్తిగా ఎత్తివేసి దిగువ ప్రాంతానికి వరద నీరు విడుదల చేయడం వల్లన గోదావరి ఉధృతంగా పెరుగుతు ములుగు జిల్లా వాజేడు మండలపరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతమైన పేరూరు వద్ద మంగళవారం సాయంత్రానికి సిడబ్ల్యూసి అంచన ప్రకారం 17.3 మీటర్లకు చేరి నిలకడగా ఉంది. దీంతో టేకులగూడెం గ్రామ శివారులోని 163వ జాతీయ రహదారిపైకి వరద నీరు చేరడంతో తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ అంతర్ రాష్ట్ర రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జాతీయ రహదారిపై పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో భారిగేట్లు



ఏర్పాటు చేసి వరద నీటిలో అటువైపు ఎవరు దాటకూడదని హెచ్చరికలు జారీ చేశారు. చత్తీస్గడ్, తెలంగాణకు వచ్చి పోయే వాహనాలు ఇరు వైపుల ఆగడంతో వాహనాలు బారులు తీరాయి. వర్షాలు కురుస్తుండడంతో పాటు గోదావరి ప్రవాహానికి వాగులు వంకలు సైతం ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో మర్రివాగు, కొంగాలవాగు, బొమ్మనపల్లి వాగు బ్రిడ్జిలు, రహదారులు నీట మునిగాయి. అలాగే వాజేడు నుండి గుమ్మడిదొడ్డి గ్రామానికి వెళ్లే దారిలోని కొంగాల వాగు బ్రిడ్జి, రోడ్డు గోదావరి వరద నీటిలో మునగడంతో వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ వరద నీటిని దాటి రవాణాను కొనసాగించకుండా భారిగేట్లను ఏర్పాటు చేశారు. అలాగే భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎవరూ చేపల వేటకు వెళ్లవద్దని, వాగులు దాటే ప్రయత్నాలు చేయొద్దని, వాజేడు, పేరూరు పోలీస్ స్టేషన్ ల పరిధిలోగల గ్రామాలలో హెచ్చరికలు జారీ చేశారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



వాజేడు, ప్రజాజ్యోతి:

తెలంగాణ భూస్వాములు, పటేల్, పట్వారీలకు దీటుగా నిలబడి ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని వినిపించి దుర్భర జీవితాలకు చరమగీతం పాడేందుకు నడుం బిగించి భూస్వాముల ఆగడాలను తిప్పి కొట్టేందుకు భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మండలంలోని రజకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం రజక నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట విరమణ తర్వాత స్ఫూర్తిదాయక జీవితం గడిపిన ఐలమ్మ తన 90 ఏండ్ల వయసులో 1986లో సెప్టెంబర్ 10వ తేదీన మరణించారంటు ఐలమ్మ పోరాట పటిమను కొనియాడరు. ఈ కార్యక్రమంలో కొండపర్తి రాఘవులు, కల్లూరి సతీష్, భువనగిరి సాయి, వేములవాడ ప్రసాద్, వేములవాడ నాగరాజు, రజక నాయకులు, రజకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )

రాష్ట్రంలోని పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఎంపిడీవో కార్యలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పెండ్లయిన ఆడపిల్లలకు 81మంది లబ్ధిదారులకు 81,09,396 రూపాయల చెక్కులను అందజేయడం జరిగినది. అనంతరం రైతు వేదికలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల లకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన38 బాధితులకు12 లక్షల రెండు వేల 500 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి లబ్ధిదారులకు అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతు. ఆరోగ్య శ్రీ పథకం వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కళ్యాణలక్ష్మి కొండంత అండ...

- రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దు
- రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హన్మకొండ, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):**

పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం ఉందని వివిధ కారణాలతో రుణ మాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని అందరికీ న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్టలో మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని నియోజకవర్గంలోని దళితవాడలలో రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలో పెండింగ్లో ఉన్న అన్ని పనులు పూర్తి చేస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను తెలుపవచ్చని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగ రైతుఋణమాఫీ

-కౌలురైతులను విస్మరించిన ప్రభుత్వం

-ఎమ్మార్పీఎస్(టీఎస్) జిల్లాఅధ్యక్షులు ఎలుకటిరాజయ్య మాదిగ.

**టేకుమట్లసెప్టెంబర్10 ప్రజాజ్యోతిన్యూస్**

ప్రభుత్వం అన్నదాతల ఉసురు తీసుకుంటుందని ఎమ్మార్పీఎస్ (టీఎస్)జిల్లా అధ్యక్షులు ఎలుకటిరాజయ్య మాదిగఅన్నారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందురైతు సంక్షేమంకోసం ప్రభుత్వంపనిచేస్తదని అధికారంలోకిరాగానే 2 లక్షలఋణమాఫీ, మరియురైతుభరోసా కిందఎకరానికి 15000/- రూపాయలు, అదేవిధంగాకౌలు రైతులకుకూడా పెట్టుబడిసహాయం అందిస్తామని ప్రగల్బాలుపలికిఓట్లు దండుకుని, అధికారంలోకిరాగానే ఆహామీలనుపూర్తిగా మరిచిపోయారని అన్నారు.2లక్షల రూపాయలఋణ మాఫీకిఅనేకకొర్రీలు పెట్టడంమూలంగా కేవలం40%మంది రైతులకేమాఫీ అయ్యిందని,మిగిలిన 60% మందిరైతులు వ్యవసాయ అధికారులచుట్టూ, బ్యాంకులచుట్టూ తిరుగుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. 2లక్షలరూపాయలపైన ఉన్నరైతులుకుమాఫీ ఐతదో! రైతులుపెట్టుబడికి డబ్బులులేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకులోఋణం మాఫీకాకప్రవేట్ వ్యక్తులదగ్గరఅప్పులు చేసివ్యవసాయం చేస్తున్నారని,కౌలు రైతులనుగుర్తిస్తాం వారికికూడారైతు భరోసాపథకంఅమలు చేస్తామన్నాప్రభుత్వం ఇప్పటివరకుఆదిశగా చర్యలు తీసుకోవడంలోవిఫలం అయ్యిందని,ఎద్దు ఏడ్చిన ఏవుసం! రైతుఏడ్చినరాష్ట్రం బాగుపడ్డట్టు చరిత్రలో లేదనిఇకనైనా ప్రభుత్వంస్పందించి ఎలాంటిషరతులు లేకుండారైతులందరికి 2లక్షలఋణమాఫీ, రైతుభరోసాపథకం, మరియుకౌలు రైతులకుకూడారైతు భరోసాపథకాన్ని అమలుచేసిరైతంగాన్ని ఆదుకోవాలనిఆయన కోరారు.

# ఏకంగా ఓ జిల్లా కలెక్టర్ పై ఇన్నీ ఆరోపణలా..

-జిల్లా సమీకృత కార్యాలయ ఉద్యోగుల గోడు పట్టించుకోని జిల్లా కలెక్టర్ సామాన్య ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని చర్చించుకుంటున్న ఉద్యోగులు.!

-అతి త్వరలో మహబూబాబాద్ జిల్లా నుండి ట్రాన్స్ఫర్ కాబోతున్న జిల్లా కలెక్టర్......

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో గత కొన్ని నెలలుగా అనగా ప్రస్తుత కలెక్టర్ వచ్చినా అనంతరం ఎన్నికల నేపథ్యంలో వివిధ జిల్లాల నుండి బదిలీ అయి వచ్చినటు వంటి కొంతమంది ఉద్యోగులు తమకు కేటాయించిన శాఖలే కాకుండ, తమ స్థాయి తమ హోదా కంటే ఉన్నత స్థాయి అధికారులపై జులుం చూపిస్తారని మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఉద్యోగుల్లో అంతర్లీనంగా చర్చ జరుగుతుంది.ఎందుకంటే జిల్లా మొత్తం అతని చేతిలో ఉందని అందరికీ చెప్పుతూ, జిల్లా ప్రజలు ఎవరైనా తమ సమస్యల నివృత్తి కోసం వచ్చిన లేక వారు ఇచ్చిన పిర్యాదు(అర్జీ) పరిశీలన ఎక్కడి వరకు వచ్చిందని తెలుసుకోవడానికి వచ్చిన వారితో కూడా దురుసుగా మాట్లాడుతూ,అవమాన పరుస్తూ కించపరిచి మాట్లాడుతున్నట్లు సమాచారం.జిల్లా ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఆ సంబంధిత సెక్షన్ల హోదాలో పనిచేసి అందరి మెప్పు పొందామే తప్ప ఇలా బజారుపాలు కాలేదని మాట్లాడుకోవడం జిల్లా సంయుక్త కార్యాలయం మొత్తం హాట్ టాపిక్ గా మారింది.ఇంకా ఈ జిల్లా సమీకృత కార్యాలయంలో "గురు శిష్యులు" ఇద్దరు ఒకే శాఖలో విధులు నిర్వర్తిస్తున్నారని సమాచారం. మిత్రమా ఓడలు బండ్లు బండ్లు ఓడలు అవుతాయి అనడంలో సందేహమే లేదు అందుకు ఇదే ఉదాహరణ,వీరందరు గతంలో ఖమ్మం జిల్లా నుంచి వచ్చి వీరి అధికార స్వభావాన్ని ఇక్కడి ఉద్యోగులపై చూపిస్తున్నట్లు చర్చ.జిల్లా




కార్యాలయానికి ఇష్టారాజ్యంగా వస్తూ తన దురహంకారంతో ఉద్యోగస్తులను నానా అవస్థలకు గురి చేస్తున్నట్లు సమాచారం.ఒక ఉద్యోగి తన మీద కంప్లయింట్ ఇస్తున్నాడని తెలుసుకొని,ఆ ఉద్యోగిని కూడా చాలా అవస్థలకు గురి చేస్తూ రోజురోజుకు అందరి ఉద్యోగుల ముందు పరువు తీస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం. చివరికి ఆ ఉద్యోగి తన గదిలోకి పిలిచి కుల దూషణ కూడా చేసినట్లు సమాచారం.ఆ ఉద్యోగులు ఈ చిత్రహింసలు తట్టుకోలేక పక్క జిల్లాలో ఐదు రోజుల క్రితం జరిగిన సంఘటనల లాగే ఆత్మహత్య చేసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇన్ని జరుగుతున్నా కూడా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోవటం ఏంటని అనుకుంటూనే త్వరలో జిల్లా కలెక్టర్ కూడా ట్రాన్స్ఫర్ అవుతున్నారు కదా ఇంకేం పట్టించుకుంటాడని బాహాటంగానే చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకే జిల్లా కలెక్టర్ కూడా ఏ ఫైల్ పెట్టినా కూడా అంతా దాట వేసే ధోరణిలోనే చూస్తా చేస్తా అని,చాలా ఫైల్స్ వెనక్కి పంపించినట్లు తెలుస్తోంది.అదే విషయాన్ని ఉద్యోగులకు కూడా చెబుతున్నట్లు ఉద్యోగులు కూడా అతనికి ఎదురు చెప్పలేక సరే సరే అంటూ దాట వేసుక వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఎమ్మెల్యే సారు చెక్ డ్యామ్ కు చేయుత నివ్వండి

-ఆకేరు వాగు ఒడ్డున ఉన్న రైతుల ఆవేదన

-యాసంగి పంటకు సాగునీరు లేనట్టేనా

**వర్ధన్నపేట సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద ,వర్ధన్నపేట రెండు గ్రామాల మధ్యలో ఆకేరు వాగు జలకలతో గోదావరిలా నిండుగా ఉండేది. గత సంవత్సరంలో వర్షాలకు చెక్ డ్యాం తెగిపోయి ఎడారిలా మారింది. గత ప్రభుత్వం తూతూ మంత్రంగా బస్తాలు ఆనకట్టగా వేసి చేతులు దులుపుకుంది. చేసిన పనికి భారీగానే ఎస్టిమేషన్లు ఎంబిలు రికార్డు చేసుకుని ఉన్నారు. ఈ ప్రభుత్వం లోనన్నా నూతనంగా చెక్ డ్యాం నిర్మించి రైతులను ఆదుకుంటారని ఆకేరు వాగు ఒడ్డున ఉన్న ఇరువైపులా రెండు గ్రామాల రైతులు ఎదురుచూస్తున్నారు. అన్ని గ్రామాలు చెరువులు నుండి మత్తల్లు పోస్తూ, జలకలను తలపిస్తుంటే ఆకేరు వాగులో చెక్ డ్యామ్ నిర్మాణం గాక వరదకు వచ్చిన నీరంతా గోదావరిలో కలుస్తుంటే దిక్కు తోచని పరిస్థితులలో రైతులు బిక్కుబిక్కుమంటూ చూస్తున్నారు. ప్రభుత్వానికి ఎమ్మెల్యేకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా. సాంక్షన్ చేయించాను తొందరలోనే చెక్ డ్యామ్ పూర్తి



అవుతుంది అని చెప్తున్నారు. కానీ రైతులు యాసింగి పంటకు సాగు నీరు ఎలా అని దిగులు చెందుతున్నారు. చెక్ డ్యామ్ లో నీరు పుష్కలంగా ఉన్నప్పుడు బోర్లు బావులు భూగర్భ జలాలతో నిండి పంటలు సమృద్ధిగా పండేది. రెండు గ్రామాల రైతులు సుమారు 1000 .ఎకరాలలో పంట నష్టపోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న నీళ్లనన్న బస్తాలు వేసి ఆపే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్యే సారు జర, మా మొర ఆలకించండి మా మీద దయతలిచి వృధాగా పోయే వరద నీరును ఆపండి అని రైతులు వేడుకుంటున్నారు...

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గౌడ సంఘం నాయకులు

**టేకుమట్ల సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్**

మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన పైడిపల్లి సంపత్ గౌడ్ ఇటీవల మృతి చెందగా వారి కుమారుడు అంగవైకల్యం కలిగిన వ్యక్తి కావడంతో మృతుని కుటుంబానికి గతంలో టేకుమట్ల మండల కేంద్రంలో ఎస్సైగా పనిచేసిన గుర్రం కృష్ణప్రసాద్ గౌడ్ 3000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.అలాగే మండలకేంద్రంలోని గౌడసంఘం నాయకులు మానవసేవే మాధవసేవఅనే భావంతోఎవరికితోచిన విధంగావారుఆర్థిక సహాయంచేసినారు 14000/- రూపాయలు. బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసిబాండ్ పేపర్ను దశదినకర్మలో మృతుడితల్లి,భార్య కుమారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలోమండల కేంద్రంలోనిగౌడ సంఘంనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క,డిసిసి అధ్యక్షుడిపై అసత్య ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ ఛానల్ పై విరుచుకుపడ్డ పట్టణ కాంగ్రెస్ నేతలు

- సిగ్నల్ టీవీ తెలుగు యూట్యూబ్ ఛానల్ శివారెడ్డి తప్పుడు వార్తలు చదివి పూట గడుపుకుంటున్నాడు
- సిగ్నల్ టీవీ తెలుగు యూట్యూబ్ ఛానల్ శివారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ప్రజలు నమ్మక,ప్రజాదరణ పొందలేక అసత్య ప్రచారాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న బిఆర్ఎస్ పార్టీ
- అవినీతి బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజానీకం నమ్మే పరిస్థితి లేదు
- ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, డిసిసి అధ్యక్షుడిపై అసత్య ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ ఛానల్ పై కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ నేతల విరుచుకుపడ్డారు. సిగ్నల్ టీవీ తెలుగు యూట్యూబ్ ఛానల్ శివారెడ్డి తప్పుడు వార్తలు చదివి పూట గడుపు కుంటున్నాడని ఆరోపించారు. ఈ సందర్భంగా ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ.. గ్రామీణ యువతకు నైపుణ్యం కల్పించడం కోసం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన స్కీంను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతంగా కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం. అయితే ఈ స్కీంలో అవకతవకలు జరిగాయన్నట్లుగా ఒక యూట్యూబ్ ఛానెల్ మంత్రి సీతక్క,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పై కుట్ర పూరితమైన కథనాన్ని ప్రసారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమని అన్నారు. కనీసం కేంద్ర, రాష్ట్రాల నిధుల వాటా మీద స్కీం అమలు,నిధుల విడుదల విధానం పట్ల ఏ మాత్రం అవగాహన లేకుండా..కేవలం విషం చిమ్మడమే పనిగా కథనం నడిపారు తప్ప అందులో ఏలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అత్యంత పారదర్శంగా నిధుల కేటాయింపు, విడుదల



జరుగుతోంది. కేంద్ర నిబంధనలకు అనుగుణంగానే విడతల వారిగా నిధులు విడుదల అవుతాయని, 2019 నుంచి 2025 వరకు తెలంగాణలో 90 వేల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కేంద్రం 817 కోట్లు మంజూరు చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో 185 కోట్లు ఖర్చు అయ్యాయి. ఆ తర్వాత అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం,నిబంధనలు పాటించకపోవడంతో కేంద్రం ఏడాది పాటు ఈ స్కీంను మన రాష్ట్రంలో నిలిపి వేసింది. అందుకే నిధుల విడుదల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుందని, బిఆర్ఎస్ పార్టీనే ప్రజలు నమ్మక యూట్యూబ్ ఛానల్ ద్వారా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. మంత్రి సీతక్కపై,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పై ఎటువంటి అసత్య ప్రచారాలు చేసిన సహించేది లేని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిగ్నల్ టీవీ తెలుగు యూట్యూబ్ ఛానల్ శివారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నియోజకవర్గ అభివృద్దే నా ఆకాంక్ష - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



-పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించింది బి ఆర్ ఎస్ పార్టీ.
-అవసరమయితే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తా.
-ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు.

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 ( ప్రజాజ్యోతి ) :

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పంచాయతీ రాజ్ శాఖ అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు సమన్వయంతో కలిసి పని చెయ్యాలని, విధుల్లో అలసత్వం వహిస్తే ఊరుకోనేది లేదని, నియోజకవర్గం అభివృద్ధి కోసం అను క్షణం తపిస్తానని, నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ
హైకోర్టు ఇచ్చిన పార్టీ ఫిరాయింపుల తీర్పు ను టీవీలలో పత్రికలలో చూశానని, ఒరిజినల్ కాపీ నాకు అందలేదు అని తెలిపారు. పార్టీతో, న్యాయ నిపుణులతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తానని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గతంలో సుప్రీంకోర్టు భిన్నమైన తీర్పును ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు కూడా గతంలో ఒక రకమైన తీర్పు, ఇప్పుడు ఒక రకమైన తీర్పు ఇచ్చిందని, న్యాయ నిపుణుల సలహాలతో సాధ్యాసాధ్యాలను పరిశీలించి, డివిజన్ బెంచ్ ను ఆశ్రయిస్తామని అన్నారు.



అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తాను తెలిపారు.

లొట్టపెట్ట పెదవులకు నక్క ఆశ పడ్డట్టుగా, కొందరు ఉప ఎన్నికలు వస్తాయని మాట్లాడుతున్నారని,వారి అజ్ఞానానికి జాలి పడుతున్నానని, రేపు కాదు కదా ఉప ఎన్నికలు వస్తాయో, రావో చెప్పే పరిస్థితి లేదు అని అన్నారు. 2014 నుండి 2023 వరకు వివిధ పార్టీల నుండి 38 మందిని బి ఆర్ ఎస్ పార్టీ చేర్చుకోలేదా కడియం తీవ్రంగా విమర్శించారు.

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు.

అందులో ఒక్క ఎమ్మెల్యే డిస్ క్వాలిఫై కాలేదని తెలిపారు. శాసనసభ పక్షాలను కూడా పార్టీలో విలీనం చేసుకున్న చరిత్ర టిఆర్ఎస్ ది అని కడియం దుయ్యబట్టారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా ఇచ్చారు కదా అది సమంజసమేనా వారిని నిలదీశారు. రాజీనామా చేయకుండానే తలసాని శ్రీనివాస్ యాదవ్, సబిత ఇంద్రారెడ్డి మంత్రులయ్యారు అని కడియం గుర్తు చేశారు. పెద్ద ఎత్తున పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన బీఆర్ఎస్ పార్టీ ఈరోజు సిగ్గు లేకుండా మాట్లాడుతుందని, పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ పార్టీకి గాని, ఆ పార్టీ నాయకులకు గానీ మాట్లాడే నైతిక అర్హత లేదని వారి పై కడియం మండిపడ్డారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి విమర్శించే వాళ్ళ నోర్లు మూయిస్తానని, ఓర్వలేని వాళ్ళు కలలు కంటున్నా ఉప ఎన్నికలు మాత్రం రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మండల అభివృద్ధికి అధికారులు బాధ్యతగా పని చేయాలి..!

-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి






సంగెం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి):

మండల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో పని చేయాలని,మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,స్పెషల్ ఆఫీసర్లు,మండల పరిషత్ అధికారులతో అభివృద్ధి ప్రగతి పై రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన,జరగవలసిన అభివృద్ధి పనుల పై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. రైతులు అప్పులతో బాధపడకుండ అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిందని వివిధ కారణాల వల్ల అర్హులై ఉండి రుణమాఫీ రాని రైతుల సమస్యలను పరిష్కరించి రుణమాఫీ వర్తించేలా అధికారులు సహకరించాలని అన్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని,గ్రామాలలో ఎన్ని మొక్కలు నాటారని వాటి యొక్క నివేదికలు ఇవ్వాలన్నారు. గ్రామపంచాయితీ పరిధిలో గల వైకుంఠధామాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి,కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న రేషన్ షాపులు ఉదయం 7 గంటలకు తెరుచుకునేలా చర్యలు చేపట్టాలని,గ్రామల్లో ఉన్న షాపులకు వెంటనే ట్రేడ్ లైసెన్స్ అందజేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు,స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించాలని,గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు బాలింతలు భోజనం చేస్తున్నారా అని గ్రామ పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసున్నారు. గ్రామాలలో శానిటేషన్,త్రాగునీరు,స్ట్రీట్ లైట్స్ అంశాలపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ అంగన్వాడి సెంటర్లో పోషణ మహోత్సవాలు




**రఘునాథపల్లి, సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి)**

ఫస్ట్ అంగన్వాడి సెంటర్ లో పోషణ మహా వారోత్సవాలను ఘనంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంగన్వాడి సెంటర్ లో ప్రీ స్కూల్ పిల్లలతో ప్రీ స్కూల్ కథల పుస్తకాల ద్వారా కథల సీక్వెన్స్ కార్డులతో పిల్లలను మాట్లాడిపించి కథను రాబట్టి చెప్పించారు ముఖ్య అతిథిగా సూపర్వైజర్ సరస్వతి మహిళా సంఘాల నుంచి సి ఎ షరీఫా, మహిళలు, తల్లులు, అంగన్వాడి టీచర్ అరుణ పాల్గొన్నారు పోషణ మహా వారోత్సవాల భాగంలో పోషణ లోపం లేకుండా ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది.

# ఏఈవోల అరిగోస.. 4 నెలలుగా క్షణం తీరిక లేకుండా విధులు!!

**-ఒకటి పోగానే మరొకటి**



**డోర్నకల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు నెలలుగా ప్రతి మండల వారీగా క్షణం తీరిక లేకుండా విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక పని పూర్తికాక ముందే, మరో పని అప్పగిస్తుండడంతో ఏ పనిచేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. రుణమాఫీతో మొదలైన వీరి కష్టాలు పంటనష్టం సర్వే వరకు కొనసాగుతూనే ఉన్నాయి. రుణమాఫీ మొత్తం గందరగోళం కావడంతో క్షేత్రస్థాయిలో ఏఈవోలు తీవ్ర సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. రైతులకు నేరుగా అందుబాటులో ఉండడంతో రుణమాఫీ కాని రైతులు ఏఈవోలను నిలదీస్తున్నారు.
ఇటు రుణమాఫీ గొడవ నడుస్తుండగానే, మరోవైపు పంటల సాగు నమోదు చేయాల్సిన బాధ్యత కూడా వాళ్లపైనే పడడంతో వారి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. రేషన్‌కార్డు లేక రుణమాఫీ కాని రైతు కుటుంబాలను నిర్ధారించే బాధ్యతను కూడా ప్రభుత్వం వీరికే అప్పగించింది. దీంతో ఏఈవోలు రైతుల ఇండ్లకు వెళ్లి సర్వే చేస్తున్నారు. తాజాగా కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలు ఏఈవోల కష్టాలను మరింత పెంచాయి. భారీ వర్షాలకు పంటలు నీట మునగడం, కొట్టుకుపోవడంతో నష్ట పరిహారం కోసం సర్వే చేయాల్సి ఉంది. ఈ బాధ్యతను కూడా అధికారులు ఏఈవోలపైనే పెట్టారు. పనిభారం తగ్గించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కుక్కల శవాలు , కుళ్ళిన వ్యర్థాల నిలయంగా ఐనవోలు ఫంక్షన్ హాల్

**-30 లక్షల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరేనా**

**-డై(యల్) నమిక్ ఎమ్మెల్యే ఐనా దయ చూపుతారా**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):**



ఐనవోలు .గత ఐదు సంవత్సరాల క్రితం అయినవోలు గ్రామంలోని దళిత ఆడపడుచులు తమ పెళ్లిలను శుభాకార్యాలు ఫంక్షన్లను ఆడంబరంగా జరుపుకోవాలని సరైన వేదిక లేదు అని అప్పటి దళిత ఎమ్మెల్యే దాదాపు 30 లక్షల వ్యయంతో అయినవోలు మండల కేంద్రంలోని దళిత కాలనీలో ఒక మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి 2019లో శంకుస్థాపన చేశారు. అప్పుడు గ్రామంలో ఉన్న దళిత బహుజన నాయకులంతా దళిత సంక్షేమంపై అప్పటికి పాలకులకు ఉన్న చిత్తశుద్ధి పై సంకలు గుద్దుకొని సంబరపడ్డారు. 2019 సంవత్సరంలో అట్టహాసంగా ప్రారంభించబడిన ఈ నిర్మాణం. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ముక్కుతూ మూలుగుతూ రెండు గదులు ఒక హాలు నిర్మాణం పూర్తి చేశారు. అందులో అప్పుడప్పుడు అధికారిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అల్పసంతోషులుగా చేసిన అప్పటి పాలకులు నిధులు లేమి సాకుతో పనులు నిలిపివేశారు. దాంతో దళిత ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతుంది అన్న ఆ వేదిక ఇప్పుడు కుక్కల శవాలకు కుళ్ళిన వ్యర్థాలకు నిలయం అయింది. రాత్రిపూట మందు బాబులకు ఆవాసంగా ఇంకా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. గత సర్కార్లో చేపట్టిన ఈ సంక్షేమ నిర్మాణాన్ని అప్పుడు అట్టహాసంగా ప్రారంభించింది. ఒక దళిత ఎమ్మెల్యేనే! ఇప్పుడు మార్పు పేరుతో ఏర్పడిన కాంగ్రెస్ సర్కారులో పరిపాలన నిర్వహిస్తున్నది. దళిత ఎమ్మెల్యేనే, అంతేకాకుండా అప్పుడు జిల్లా స్థాయిలో చక్రం తిప్పిన స్థానిక నేతలు ఇప్పుడు రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పే స్థాయికి ఎదిగినా అది వ్య(క్తిగత)వస్థ ఎదుగుదలను చూపెట్టలేకపోతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారం అని వర్ధన్నపేట ఎంతో గొప్పగా ప్రారంభించిన డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంలో కూడా ఈ సమస్యపై ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తున్న ప్రస్తుతం ఎమ్మెల్యే ఇంతవరకు దళిత కాలనీ వైపు కన్నుఎత్తి కూడా చూడలేదు అంటే ఈ ప్రోగ్రాం ప్రచారానికే పరిమితం అయిందా అన్న అనుమానం తలెత్తుతుంది. లేకపోతే గత పాలకులు ప్రారంభించిన ఈ వేదికను పూర్తి చేస్తే ఆ క్రెడిట్ అంతా వారికే దక్కుతుందన్న కారణంగానే ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేయడంలో ప్రస్తుతం ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా ఉన్నారా? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. కానీ ఈ డైనమిక్ ఎమ్మెల్యేని గెలిపించిన వారిలో ఈ దళిత ఓటర్లు కూడా ఉన్నారని సంగతి విస్మరిస్తే ఎలా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేయడానికి కృషి చేయాలని కనీసం ఇప్పుడు ఉన్న నిర్మానానికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...

# బచ్చన్నపేట ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

**-పాఠశాల అభివృద్ధికి పాటు పడుతున్న పృద్వీరాజు**

**-నూరు శాతం హాజరున్న విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ**

**-జనగామ డీఈవో రాము**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**




బచ్చన్నపేట ఉన్నత పాఠశాలలో 1984-85 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గట్టు పద్మజ, పెద్ది గిరిజ(ఉమారాణి),అదే పాఠశాలలో పనిచేస్తున్న పూర్వ విద్యార్తులు ఉపాధ్యాయులు, భాస్కరుని పృథ్వీరాజు,ప్రవాస భారతీయులు పుల్గిళ్ల శ్రీనివాస్,పాఠశాలకు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని జనగామ డీఈవో రాము అన్నారు. మంగళవారం బచ్చన్నపేట ఉన్నత పాఠశాలలో ముప్పై వేలతో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను సందర్శించారు. అలాగే గతంలో పాఠశాల అభివృద్ధి కీ పులిగిళ్ల. శ్రీనివాస్ విరాళంగా యాభై వేలు ఇవ్వడం అభినందనీయమని పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అదేవిధంగా పాఠశాలకు విరాళాలు సేకరించి పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న పృథ్వీరాజు ను అభినందించారు.అలాగే ఉపాధ్యాయులు ఈ సంవత్సరంలో ఎస్ఎస్సి లో 10 వ తరగతి లో 10. జిపిఏ సాందించేవిదంగా కృషిచేయాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విదంగా విద్యాబోదన చేయలని డీఈవో సూచించారు. నూరు శాతం హాజరు ఉన్న విద్యార్థులకు డిక్షనరీలను బహుమానంగా పంపిణి చేసారు ఈ డిక్షనీరులను పాఠశాల సైన్స్ ఉపాద్యాయులు టి. యందగిరి డోనెట్ చేయడం హర్షనీయమనిమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ. ఐ వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రదానోపాద్యాయులు బి.వెంకటరెడ్డి, ఉపాద్యాయులు గట్టు రాంచంద్రం, బాలరాజు , నరసింహారెడ్డి , పద్మజ, మల్లారెడ్డి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**-అదనపు కలెక్టర్ కు వరద బాధితుల సమస్యలను వివరించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ గౌడ్**

**కేసముద్రం, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అర్పణపల్లి గ్రామం వట్టి వాగు పొంగి పోర్లడం తో వరద ప్రభావంతో దెబ్బతిని,నీట మునిగిన వడ్డెర కాలనీ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అధికారులతో కలిసి సందర్శించారు. దెబ్బతిన్న గృహలను సందర్శించి బాధితులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు.. గ్రామ ప్రజలకు నిరంతరం విద్యుత్, సౌకర్యం, తాగునీరు, పారిశుద్ధ్యం , వైద్య శిబిరలు నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు కమ్యూనిటీ హాల్ సందర్శించి గ్రంథాలయముకు ఈ కమ్యూనిటీ హాల్ ను వినియోగంలోకి తీసుక రావాలని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నట్లు అయితే పారిశుద్య చర్యలు తీసుకోవాలని , వడ్డెర కాలనీ సాధారణ స్థితికి చేరే వరకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలనీ,ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రత్యేక అధికారి నిత్యం గ్రామాన్ని సందర్శించాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, స్పెషల్ ఆఫీసర్, గ్రామ ఇంచార్జి మానస కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కారోబార్ రమేష్ గ్రామ సిబ్బంది పాలుగోన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్...**

**కేసముద్రం,సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి):**




కేసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని రైతు వేదిక యందు భారీ వర్షం వరద ప్రవాహానికి నష్టపోయినటువంటి ప్రజలను రైతుల గురించి సంబంధిత మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కష్ట కాలంలో ప్రతి అధికారి ప్రజలకు రైతులకు అండగా నిలవండి, నష్టపోయిన ప్రతి ఇంటి గడపకు వెళ్ళండి, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండ కూడదని తక్షణమే చొరవ చూపి మెరుగుపరచాలని అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి రైతులు గాని నష్టపోయినటువంటి ప్రజలు గాని నాకు ఫోన్ చేసిన స్వయంగా ఫిర్యాదు అందచేసినట్లయితే ఆ యొక్క గ్రామ అధికారుల పైన మండల అధికారుల పైన సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు, వారికి మెమోలు జారీ చేస్తామన్నారు. ప్రతి ఒక్క అధికారి వైద్యా, విద్యుత్, రెవెన్యూ, మిషన్ భగీరథ , అగ్రికల్చర్ , ఆర్ అండ్ బి, గ్రామ సెక్రెట్రిలతో,ఈ సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి మహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో వర్షపాతం నమోదవడం భారీ వర్షాల వల్ల చెరువుల గొలుసు కట్టలు తెగిపోవడంతో కేసముద్రం మండల కేంద్రం లోని గ్రామలలో ఉన్నటువంటి ప్రజలు అలాగే రైతులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అలాగే వారి యొక్క జీవన గమనాన్ని పూర్తిగా కోల్పోయారని, అదే విధంగ వరదలతో నష్టపోయినటువంటి బాధితులు ఎడ్లు గాని గొర్రెలు గానీ పంట పొలాలు గాని ఆస్తి నష్టంగానీ ఇతర నష్టాలని క్షుణ్ణంగా సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు ఎమ్మార్వోల , సంబంధిత ఏఈ, డి ఈ , లా,తో సర్వే చేపించుకొని పూర్తి నివేదికను సమర్పించాలన్నారు, వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని భారీ వర్షం వరద ప్రవాహానికి నష్టపోయిన ప్రజలు రైతుల గ్రామాల్లో సమస్యలపై సంబంధిత అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశానని అధికారులు నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని ప్రజల కోసం పనిచేయాలని ఆదమరిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. ముఖ్య సమస్యలు ఉన్న నీటిపారుదల పీర్, అర్, అండ్ బీ, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు రోజులుగా కొన్ని తండాల్లో గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువ ఉండడంతో సంబంధిత నీటిపారుదల అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు,గ్రామాల్లో పరిశుద్ధ పనులు వైద్య సేవలు విద్యుత్ తాగునీటి సరఫరా రహదారుల మరమ్మత్తుల విషయంలో అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించాలి అని అన్నారు , ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిప్యూటీ తాసిల్దార్ మండల అధికారులు పంచాయతీ సెక్రటరీలు విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షు లు అంబటి మహేందర్ రెడ్డి, నాయకులు మండల అధ్యక్షులు యూత్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ యజమాన్యం: పనిలో సేవలో మాకు మేమే సాటి..

**-వరద బాధితులకు చిట్టి చేతులతో పెద్ద సాయం: కరస్పాండెంట్ అప్పారావు**

**-బ్రిలియంట్ స్కూల్ విద్యార్థుల సేవలు మరవలేనివి మర్చిపోలేనివి మరవకూడనివి:ప్రిన్సిపాల్ అప్సర్ బేగం**

**డోర్నకల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**

గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రెండు జిల్లాలు ఖమ్మం- మహబూబాబాద్, ఉన్న వరద పరిస్థితి అందరికీ తెలిసిందే,ప్రాణాలను సైతం కోల్పోతున్న పరిస్థితి మనందరికీ కనిపిస్తుంది.ఐతే ఆ ఆపత్కాల పరిస్థితుల్లో ఎవరికి తోచిన సహాయం వారు చేస్తున్నారు.దీనిలో భాగంగానే మంగళవారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని, ముంపు ప్రాంతంలో ఒకటైన మోదుగడ్డ తండా50 కుటుంబాలు, ఆకేరు వరద తాకిటికి సర్వం కోల్పోయారు. అది గ్రహించిన బ్రిలియంట్ అధినేత కరస్పాండెంట్ వక్కొంతుల అప్పారావు అధ్యక్షతనలో 50 కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు దుప్పట్లు కూరగాయలు, టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో బాధితుల ఇంటికి వెళ్లి ధైర్యంగా ఉండాలని అధైర్య పడోద్దని బాధితుల కుటుంబాలకి భరోసానిచ్చి వస్తువులని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ అప్పారావు మాట్లాడుతూ కష్టకాలంలోనే సహాయం చేసేవారిని మంచి మనసుతో పలకరించే వారిని ఎల్లవేళలా ప్రజలు గుర్తుంచుకుంటారని వారు తెలిపారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు బాధితులకు సహాయం చేయాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి సంఘటనలు రావడం చాలా దురదృష్టకరమని వరదల్లో సర్వంకోల్పోయి. సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను అందర్నీ



ఆదుకోవడం మనందరి బాధ్యత అని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ వరద బాధిత కుటుంబాలకు చేయూతనివ్వాలని పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ అప్సర్ బేగం, బానోత్ శ్రీనివాస్, చిట్టిబాబు, బద్రు, శ్రావణ్, టీచర్స్, ఉష, సాహితి, విజయమని, రమ్య, వైష్ణవి, విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి రుద్ర హెూమం

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేటలో పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష్మీ గణపతి రుద్ర హెూమాన్ని నిర్వహించారు. వేద పండితులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో హెూమ క్రతువు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ హెూమంలో పట్టణానికి చెందిన 150 మంది దంపతులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదానాన్ని నిర్వహించారు. పూజలో పాల్గొన్న దంపతులకు లక్కీ డ్రా ద్వారా ఐదుగురిని ఎంపిక చేసి వెండి కుంకుమ భరిణిలను అందజేశారు. ఈ సందర్భంగా గణపతి లడ్డును వేలంపాట ద్వారా పరికిపండ్ల ఏకాంబరం రూ.30,116తో దక్కించుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రుద్ర ఓం ప్రకాష్, కామని రవీందర్ రాజేందర్, పర్ష శ్రీధర్, కోదాటి గోపాలకృష్ణ, బాల్నే జగన్, ఎంగలి బిక్షపతి, కోడూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో ఉద్యమించాలి

**-జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ భవనం నిర్మించాలి**

**-పందిళ్ళ కళ్యాణి జిల్లా ఉపాధ్యక్షురాలు**




**జనగామ జిల్లా సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ):-**

వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జనగామ జిల్లా కమిటీ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐద్వా జిల్లా నాయకులు లింగల సుగుణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు పందిళ్ళ కళ్యాణి మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో ఐలమ్మ భవనమును నిర్మించాలని వారు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవాడిదే భూమి వెట్టి చాకిరి నశించాలి అనే నినాదాలతో పోరాటాన్ని రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ విరోచిత పోరాటాన్ని నిర్వహించారు దేశముకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి దున్నేవాడికే భూమి దక్కాలని పండించిన పంటను దొరలు స్వాధీనం చేసుకుంటే ఎదురుపడి ఆ పంట మాది ముట్టుకోవద్దు ఖబర్దార్ అని ఎదురు తిరిగిన వీరనారి చిట్యాల ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు నడవాలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్నటువంటి అత్యాచారాలను మహిళలపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు గజ్వేల్లి మానస పావని విజయ యాదమ్మ అందాలు అనిత యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో తరగతుల ప్రారంభానికి సిద్ధం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**-ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్.**

**నర్సంపేట/ప్రజాజ్యోతి**

నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో తరగతుల ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ అధికారులతో కలసి నూతనంగా నిర్మించిన జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సి బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌళిక వసతులు, పరికరాలు సమకూర్చుకొని ఈ విద్యా సంవత్సరం నుండి వైద్య తరగతులు, వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, టిజిఎం ఐడిసి ఈఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన సుబేదారి పోలీసులు..



హన్మకొండ, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):
దొంగతనం చేసి పారిపోయేందుకు ప్రయత్నించిన వ్యక్తిని సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు.సుబేదారి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం అనకాపల్లి విజయరామారావుపేటకు చెందిన ఎల్లపు సాయికుమార్ తాగుడుకు జల్సాలకు అలవాటు పడి హనుమకొండ బాలసముద్రంలోని వృద్ధులకు కేర్ టెకర్ గా పని కుదర్చుకొని ఈనెల 7న వృద్ధులు నిద్రలో ఉండగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, స్మార్ట్ ఫోన్, కీప్యాడ్, కారు తాళం, ఆంధ్రాబ్యాంక్ ఏటీఎంలో దొంగలించి వరంగల్ స్టేషన్ కు వెళ్ళాడు. ఈ విషయంపై వృద్ధుల ఫిర్యాదు మేరకు సుబేదారి ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసుకుని విచారణ జరుగుతున్న క్రమంలో మంగళవారం అదాలత్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పారిపోయే ప్రయత్నం చేయగా అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితుల నుండి నాలుగు జతల బంగారు చెవు కమ్మలు, బంగారు చైన్, బంగారు నకిలీసు, స్మార్ట్ ఫోన్, కీప్యాడ్ ఫోను, కారు తాళం,ఆంధ్ర బ్యాంక్ ఎటిఎం కార్డులను స్వాధీనం చేసుకుని నిందితున్ని కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. నిందితుని పై ఇప్పటికే విశాఖపట్నం జిల్లా చీడకడ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు ఉన్నట్లు తేలింది అన్నారు. దొంగను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఏఎస్ఐ పాపయ్య, కానిస్టేబుల్ లియాఖత్ ఆలి సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి ప్రశంసించారు.

# చాకలి ఐలమ్మ కు ఘన నివాళి

-మహిళలు అందరూ చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవాలి.
-నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్




నర్సంపేట/ప్రజాజ్యోతి
తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతినిపురస్కరించుకొని నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్పర్సన్ గుంటి రజిని కిషన్ లు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో వర్ధంతి సభ నిర్వహించారు.. చైర్పర్సన్ గుంటి రజిని కిషన్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రహితంగా పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎంతోమంది మహిళకు స్ఫూర్తిదాయకమని తాను ఏర్పరచిన బాటలో మహిళలందరూ ముందు కొనసాగాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. రజాకారులని ఎదిరించిన దీరవనిత చాకలి ఐలమ్మ నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు..ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ, మున్సిపల్ అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

# మహిళా శక్తి చాకలి ఐలమ్మ

-పోరాటాల గడ్డ ....
-దొరల పాలనను అంతం చేసిన చాకలి ఐలమ్మ...

డోర్నకల్ సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాటతో దొరల పాలనను అంతం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజలు తిరుగుబాటు చేశారని పట్టణ సిపిఎం కార్యదర్శి దాసరి మల్లేశం, మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారని మంగ ళవారం డోర్నకల్ పట్టణంలోని సెయింట్ ఆగ్నెస్ స్కూల్ ప్రాంగణంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శనీయురాలని కొనియాడారు. వారు ఆనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మళ్లీ దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని వారు గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ ఆనాటి దేశ్ ముఖ్ లు,



ప్రజా కార్ల గుండెల్లో దడపుట్టించాయని అన్నారు. ఒకవైపు సాయిధ పోరాటం చేస్తూనే, మరోవైపు ఉద్యమకారులకు అన్నం పెట్టిన మహనీయురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన అశోక్ కుమార్, పావని వెంకన్న, రమేష్, బద్దల వెంకటేశ్వర్లు, లలిత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





-విద్యార్థులు ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా చూసుకోవాలి
-సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చూసుకోవాలి
-అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

నర్సంపేట/ప్రజాజ్యోతి
నర్సంపేటలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదామాట్లాడుతూ.వర్షాల సీజన్ కావడంతో విద్యార్థులకు అంటువ్యాధులు ప్రబలకుండ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు.నర్సంపేట కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తరగతి గదులు, భోజన శాల,వంటశాల, నిద్రించే గదులు, మరుగుదొడ్లు,తాగునీటి ప్లాంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. టాయిలెట్ల వద్ద పరిశుభ్రత పాటించాలని అన్నారు.పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టె ను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. తరగతి గదిలోని డిజిటల్ క్లాస్ బోర్డును పరిశీలించి విద్యార్థులకు సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని ప్రశ్నించారు. ప్రధానంగా పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, వార్డెన్,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట/ప్రజాజ్యోతి
నర్సంపేట పట్టణం వల్లబ్ నగర్ 3వ డివిజన్ లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ అభివృద్ధి దిశగా వెళ్తుంది అంటే అది మన దేశ ప్రధానినరేంద్ర మోడీ వల్లనే,అలాంటి నాయకునికి మద్దతుగా నిలిచి సభ్యత్వం పొంది, ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులు సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు మరియు నర్సంపేట నియోజకవర్గ ప్రతి కార్యకర్త భాధ్యతయుతంగా సభ్యత్వ నమోదులు చెయ్యాలని కోరారు,గత 10 సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ పాలన చూసి ప్రజలందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో కాంటేస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీరా శ్రీను,ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ గుప్తా పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర బుర్రకథ కాలక్షేపం

**– కంచరి వాడ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటుచేసిన నిర్వాహకులు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేట లోని కంచరి వాడలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వాహకులు మంగళవారం జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సంపూర్ణ జీవిత చరిత్ర బుర్రకథ కథా కాలక్షేపం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ బాధ్యుడు రాగి శ్రీధర్ మాట్లాడుతూ కంచరి వాడ (విశ్వబ్రాహ్మణ వీధి)లో గత 50 సంవత్సరాలుగా తాతలు, తండ్రుల కాలం నుంచి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలలో బుర్రకథ కథా కాలక్షేపము, తదితర జానపద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అదే పరంపరను కొనసాగిస్తూ మేము కూడా నేటి తరానికి అంతరించిపోతున్న జానపద కళలు, సంస్కృతి సాంప్రదాయాలు, హిందూ సనాతన ధర్మము యొక్క గొప్పతనం తెలియజేయాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన కాకతీయ బుర్రకథ బృందం ప్రధాన కథానాయకుడు బూర రాము, సహాయకులు జలగం యాకన్న, కుమ్మరి కుంట్ల సోమన్న వారిచే



మంగళవారం నుంచి ఐదు రోజులపాటు రాత్రి గం.8.30 ని. నుంచి గం.11ల గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులంతా విచ్చేసి వీరబ్రహ్మేంద్ర స్వామి సంపూర్ణ జీవిత చరిత్ర బుర్రకథ కాలక్షేపాన్ని వీక్షించి విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు రాగి శ్రీధర్, నాగరాజు, శశి, వివేక్, పోతు చందర్, రుద్రోజు జగదీశ్వర్, శివ కుమార్, రాకేష్, నాయిని అశోక్, మల్లేశం, వీరేశం, పాకల కిరణ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాల్గోవరోజుఘనంగా గణపతి పూజలు

**నర్సంపేట/ప్రజాజ్యోతి**
నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోగల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమం నాల్గోవరోజు గణపతికి ఇష్టమైనటువంటి తులసి మాలలతో భక్తి శ్రద్ధలతో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే జరిపించడం జరిగినది కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని చెప్పి ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వ్యాపారంలో విద్యలో ప్రతి ఒక్కరూ రాణించాలని ఆ దేవుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో తల్లాపెల్లి కళ్యాని సతీష్ దంపతులు నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్ దంపతులు ఎదురబోయిన మౌనిక నవీన్ దంపతులు అదర్ సండె రమ దేవి రాజు దంపతులు రావిళ్ళ సుమతి రమేష్ ఎదుర



బోయిన రామస్వామి తోటం వెన్నెల నిశాంత్ బొల్లా సుమ అశోక్ గందె కోటేశ్వరి రాళ్ల బండి సరోజన వార్డులోని ప్రజలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# జాతీయవాదం బలపడాలంటే బిజెపి తోటే సాధ్యం

**-దేశ భవిష్యత్తు బాగుండాలంటే బిజెపి బాగుంటేనే బాగుంటుంది.**

**నర్సంపేట/ప్రజాజ్యోతి**
నర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట పట్టణం, నర్సంపేట రూరల్, నెక్కొండ, చెన్నరావుపేట, దుగ్గొండి మండలాలలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించడం జరిగినది. ఈ క్రమంలో గతంలో పార్టీకి దూరమైన వారిని కలిసి మళ్లీ వారిని పార్టీలోకి ఆహ్వానించి వారికి కూడా పార్టీ సభ్యత్వాన్ని ఇప్పించడం జరిగినది. ఈ సందర్భంలో నెక్కొండ మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్ కూడా పార్టీలోకి ఆహ్వానించి వారికి సభ్యత్వాన్ని ప్రతాప్ అందజేశారు. ఈ సందర్భంగా కంభంపాటి ప్రతాప్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాల చరిత్రలో దేశం అభివృద్ధి చెందిన కాలాన్ని లెక్కించుకుంటే వాజ్పేయి కాలంలో ఐదు సంవత్సరాలు నేటి మోడీ కాలంలోని 10 సంవత్సరాలలోనే దేశం విపరీతమైన అభివృద్ధి చెందిందని అభివృద్ధికి మారు భారతీయ జనతా పార్టీ మాత్రమేనని దేశ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములం కావాలంటే భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తోటి సాధ్యమని తెలిపారు. దేశ సేవలో ఆర్మీ ఎలా సేవలందిస్తుందో పార్టీ అభివృద్ధిలో మనమందరం అలా భాగస్వామ్యం కావాలని మోడీ దృఢమైన నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతున్న దేశం నుండి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ వేగంగా పురోగతి సాధిస్తుందన్నారు. కావున ప్రజలందరూ



స్వచ్ఛందంగా ముందుకొచ్చి భారతీయ జనతా పార్టీ కుటుంబంలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. మీరు చేయవలసిందిగా 8800 002024 నెంబర్కు దయల్ చేసి మీ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, నరసింహ రాములు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధీ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, రేసు శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ మూర్తి అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి పంజాల రాము గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, రెండో వార్డ్ కౌన్సిలర్ రాజు యాదవ్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు వీరన్న, 17 అవార్డు కౌన్సిలర్ గోలియానాయక్, మండల అధ్యక్షులు రంజిత్, మహేందర్ రెడ్డి, స్నేహితుల రాజేందర్, అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజు, సందీప్, జూలూరు మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ స్వామి గౌడ్ కు మోకుదెబ్బ నాయకుల నివాళులు



**నర్సంపేట/ప్రజాజ్యోతి**
నర్సంపేటపట్టానానికి చెందిన బత్తిని వెంకట్ స్వామి గౌడ్ గుండె పోటుతో మంగళవారం స్వర్గస్తులయ్యారు.వెంకట్ స్వామి గౌడ్ పార్థీహ దేహం పై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ స్వామి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఇంచార్జి సొల్తీ సారయ్య గౌడ్,మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్ , మాచర్ల సమ్మయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, బూర అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థ



**డోర్నకల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి**
గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ములకలపల్లి ఆకేరు ఉద్ధృతంగా ప్రవహించి గ్రామాన్ని చిన్నాభిన్నం చేసింది. వరద బాధితులకు మాజీసర్పంచ్ జువ్వాజీ రాం ప్రసాద్ తన స్నేహితుల పిలుపు మేరకు బైహెల్ప్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో 130 మందికి మద్యనాపు నాగేశ్వరావు చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం కూలీ పనుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆకేరు ప్రవాహానికి వందల కుటుంబాలు సర్వం కోల్పోయారు. ములకలపల్లి గ్రామాన్ని సందర్శించి స్వచ్ఛంద సంస్థల వాళ్ళు అండగా నిలవాలని వారు కోరారు.